తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 54 | శుక్రవారం 20.11. 2026 | పేజీలు :8 | వెల: 2

సిద్దిపేటలోనూ కాంగ్రెస్ జెండా ఎగురుతుంది

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



సిద్దిపేట: సూర్యోదయ వార్త

2029లో తెలంగాణలోనే కాదు.. సిద్దిపేట గడ్డపై కూడా కాంగ్రెస్ జెండా ఎగురుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (=వఝుత్ష్ర =వసఎ) ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఈ పట్టణంలో అభివృద్ధి పనుల కోసం రూ.550 కోట్ల నిధులను ఈ ప్రభుత్వం కేటాయించినట్టు చెప్పారు.

"ఈరోజు సిద్దిపేట గడ్డ.. కాంగ్రెస్ అడ్డా అని కార్యకర్తలు నిరూపించారు. 2004లో వార్డు మెంబర్‌గా కూడా గెలవని హరీశ్‌రావు.. వైఎస్సార్ భిక్షతో ఏకంగా మంత్రి అయ్యారు. కానీ, హరీశ్‌రావు మంత్రి అయ్యాక సిద్దిపేటలో కాంగ్రెస్ లేకుండా చేయాలని చూశారు. ఈ నియోజకవర్గ ప్రజలు కోరిన నాయకుడికే టికెట్ ఇస్తా.. గెలిపించుకునే బాధ్యత మీది. సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగిరితే ఈ నియోజకవర్గానికి మంత్రి పదవి ఇస్తా. ఇవాళ హరీశ్‌రావు కుటుంబం ఎలా ఉంది? రామలింగారెడ్డి కుటుంబం ఎలా ఉంది. సోలిపేట రామలింగారెడ్డి కుటుంబ సభ్యులకు కనీసం సొంత కారు కూడా లేదు. హరీశ్‌రావు కుటుంబానికి మాత్రం రూ.వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎలా ఉన్నారో ప్రజలు ఆలోచించాలి. రంగనాయక్‌సాగర్ దగ్గర హరీశ్‌రావుకు, కేటీఆర్‌కు హైటెక్ సిటీకి దగ్గరలోని జన్వాడలో, కొండపోచమ్మ దగ్గర కేసీఆర్‌కు వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? ఉద్యమంలో పాల్గొన్న, త్యాగాలు చేసిన.. ఎంతో మంది కుటుంబాలు అప్పుల్లో ఉన్నాయి.

కేసీఆర్, హరీశ్‌రావు కుటుంబాలు, వారి బంధువులు మాత్రం రూ.వేలకోట్లు సంపాదించారు. తెలంగాణ కోసం శ్రీకాంత్‌చారి ఎల్బీనగర్ చౌరస్తాలో ప్రాణత్యాగం చేశారు. కేసీఆర్ మాత్రం తన కుమారుడు, కుమార్తె, అల్లుడు, బంధువులకు పదవులు ఇచ్చుకున్నారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీకాంత్‌చారి తల్లికి మాత్రం కేసీఆర్ పదేళ్లపాటు ఏ పదవి ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లలో పన్నుల రూపంలో ప్రజల నుంచి రూ.20లక్షల కోట్లు వచ్చాయి. ప్రాజెక్టుల పేరిట మరో రూ.8లక్షల కోట్లు అప్పులు చేశారు. ప్రాజెక్టుల్లో బాగా దోపిడీకి పాల్పడినందుకే కదా 2018లో రెండో సారి గెలిచిన తర్వాత హరీశ్‌రావుకు మంత్రి పదవి ఇవ్వలేదు.

నన్ను సీఎంగా చేసిన ప్రజలకు, తెలంగాణ నేలకు ఎందుకు అన్యాయం చేస్తాను? తెదేపాతో ఏనాడో తెగదెంపులు చేసుకున్నా.. నాకు ఆ పార్టీతో ఏం సంబంధం? కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు చాలని సంతకం పెట్టింది కేసీఆర్, హరీశ్‌రావు కాదా? అప్పటి ఏపీ సీఎం జగన్‌ను ప్రగతి భవన్‌కు పిలిచి.. విందు ఇచ్చి.. రాయలసీమ ప్రాజెక్టు కట్టుకో అని చెప్పింది కేసీఆర్ కాదా? కమీషన్లకు ఆశపడి రాయలసీమ ప్రాజెక్టుకు మీరు సహకరించలేదా? రోజా ఇంటికి వెళ్లి రొయ్యల పులుసు తిని.. రాయలసీమ రతనాల సీమ కావాలని చెప్పింది కేసీఆర్ కాదా?హరీశ్‌రావు ముందుండి నిర్మించిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది" అని సీఎం విమర్శించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'.. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం సాయంత్రం సిద్దిపేటలో శ్రీకారం చుట్టారు. పేద కుటుంబాల వారికి రూ.5 లక్షల జీవితబీమా కల్పించడం ఈ పథకం ప్రధానోద్దేశం. అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ అమల్లో భాగంగా దీనికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నెల 19 నుంచి డిసెంబర్ 18 వరకు నెల రోజుల పాటు నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. గ్రామ పంచాయతీ కార్యాలయాలు, వార్డు కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలు, ఆన్‌లైన్ లేదా ఇంటింటి సర్వే ద్వారా వివరాలు నమోదు చేస్తారు. లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా చెల్లించనక్కర్లేదు.. పూర్తి ప్రీమియం ప్రభుత్వమే భరిస్తుంది.

అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావు లేదు

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తెలంగాణ లక్ష్యం

మంచి రహదారులు లేని దేశం అభివృద్ధి చెందదు

ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ 85వ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్‌సూర్యోదయ వార్త

2047 మన దేశానికి ఎంతో ప్రాధాన్యం ఉన్న సంవత్సరం.. మనం స్వాతంత్ర్యం సాధించి నాటికి వందేళ్లు అవుతుంది. జాతీయ ప్రయోజనాలు, దేశ భద్రత, మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమం విషయంలో రాజకీయాలకు తావులేదు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు, మిగిలిన సమయంలో దేశాభివృద్ధి పైనే దృష్టి సారిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ముఖ్యమంత్రి కోరారు. నిర్దేశించిన లక్ష్యాల సాధనలో దేశం ప్రగతి సాధించడానికి తనవంతు కర్తవ్యంగా తెలంగాణ కూడా తోడ్పాటును అందిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో గురువారం ప్రారంభమైన ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (ఐఆర్సీ) 85వ వార్షిక సదస్సుకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యానికి అనుగుణంగా తెలంగాణ తన వంతుగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యానికి తగినట్లు తెలంగాణ రైజింగ్ విజన్‌తో ముందుకు సాగుతున్నామని, 2034 నాటికే 1 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. దేశ జనాభాలో 2.5 శాతం ఉన్న తెలంగాణ, జాతీయ జీడీపీలో 5 శాతం వాటా అందిస్తోందని, 2047 నాటికి దానిని 10 శాతానికి పెంచుతామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర రోడ్ల అభివృద్ధికి సంబంధించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అందించిన ప్రతిపాదనలకు కేంద్రం సంపూర్ణ సహకారం అందించాలని జాతీయ రహదారుల శాఖ

గడ్కరీకి బీజేపీ ఎమ్మెల్యేల వినతులు 2

ఇంటర్ పరీక్షల తేదీలు ఖరారు

- 25 ఫిబ్రవరి 24 నుంచి ప్రథమ సంవత్సరం పరీక్షలు
- 25 నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు..
- ఫిబ్రవరి 1 నుంచి ప్రాక్టికల్స్



2

చుక్క నీటినీ వదులుకోం..



- నాగార్జునసాగర్ నుంచి 1.8 టీఎంసీలు తరలించాలన్న ఏపీ ప్రయత్నాలను అడ్డుకుంటాం
- కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణే లక్ష్యం
- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

నీటి వాటా విషయంలో రాజీ ప్రసక్తే లేదు

- తెలంగాణ ప్రయోజనాల కోసం సుప్రీంకోర్టుకైనా వెళ్తాం
- బీఆర్ఎస్ నేతలవి కొత్త డ్రామాలు
- టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

2



రూ.20 వేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సీఐ

- హోటల్ అదనపు గంటకు నెలకు రూ.50 వేల మామూళ్లు
- క్యాబిన్‌లో మరో రూ.1.85 లక్షల లెక్కల్లో లేని నగదు
- అరెస్టు.. నాంపల్లి కోర్టుకు తరలింపు





సాగర్ జలాలను తరలించే కుట్రను అడ్డుకోలేరా?

రోజుకు 2 టీఎంసీలు తరలిస్తే హైదరాబాద్‌కు తాగునీటి కష్టాలు

ఉత్తమ్‌ది మొద్దు నిద్ర.. రేవంత్‌ది నిర్లక్ష్యం

కాంగ్రెస్ వైఫల్యాలపై హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్‌సూర్యోదయ వార్త

నాగార్జునసాగర్ నుంచి రోజుకు రెండు టీఎంసీల నీటిని తరలించేలా ఆంధ్రప్రదేశ్ పల్నాడు వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు చేపడుతుంటే రేవంత్ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆగస్టు 4న ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేసినా ఎందుకు అడ్డుకోలేదని నిలదీశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రోజుకు రెండు టీఎంసీల నీటిని తరలిస్తే నల్లగొండ జిల్లాతో పాటు హైదరాబాద్ తాగునీటికి తీవ్ర ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సొంత జిల్లాకే అన్యాయం - మిగతా 2 లో..

ఉపాధికి జోష్..

నవంబర్‌లో సరికొత్త రికార్డు

ఒక్కరోజే 6 లక్షల మందికి పైగా పని

కూలీల హాజరును 60 మందికి పెంచాలి

40 మందికి ఒక మేట్.. డిసెంబర్ 1 నుంచి కొత్త విధానం

ఉపాధి పనులతోనే జలవనరుల పునరుజ్జీవనం

అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు

2





గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల కు కూలీల నుంచి భారీ స్పందన లభిస్తోంది. నవం బర్‌లో రోజువారీ సగటు హాజరు 5.97 లక్షలకు చేరగా, ఈ నెల 18న ఒక్కరోజే 6 లక్షల మందికి పైగా కూలీలు పనులకు హాజరై సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ జోరును కొనసాగిస్తూ కూలీల సంఖ్యను మరింత పెంచాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. సచివాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షలో ఉపాధి హామీ, జలసిరి, గ్రామీణ మౌలిక వసతుల పనుల పురోగతిని ఆమె పరిశీలించారు. ప్రస్తుతం ఒక్కో గ్రామపంచాయతీ నుంచి రోజుకు సగటున 47 మంది కూలీలు పనులకు వస్తుండగా, ఆ సంఖ్యను 60కి పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి కోరిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని స్పష్టం చేశారు.

హైదరాబాద్‌సూర్యోదయ వార్త

నా 26 ఏళ్ల సర్వీసులో 20 ట్రాన్స్‌ఫర్లు

ఏ పోస్టింగ్ ఇచ్చినా తగ్గేది లేదన్న సజ్జనర్

అగ్నిప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి



2

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

పదో తరగతి పరీక్షలులో ఉత్తమ ఫలితాలు సాదించాలి...

తాడ్వాయి మండల విద్యాశాఖ అధికారి - గడ్డి శ్రీనివాస్



తాడ్వాయి. ములుగు జిల్లా. నవంబర్ 19(సూర్యదయ వార్త . ములుగు ప్రతినిధిశ్రీ.

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ స్థానాన్ని సాధించడమే ధ్యేయంగా మండలంలోని బీరెల్లి ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుల సమావేశము హెడ్మాస్టర్ నందకిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులలో భయాన్ని పోగొట్టి,ఉత్తమ మార్కులను, ఉత్తమ ఫలితాలను సాధించడమే ధ్యేయంగా కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను గుర్తించి ఎంఈఓ గడ్డి శ్రీనివాస్ హెచ్ఎం నందకిషోర్ ఉపాధ్యాయులుల తో కలసి రంగాపూర్, కొత్తగూడెం వీరాపూర్ గ్రామాలలోని విద్యార్థుల ఇండ్లకు వెళ్లి విద్యార్థులు, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నందకిషోర్ ఉపాధ్యాయులు రహీం సతీష్ గాంధీ పాల్గొన్నారు..

పల్నాటి సంతోష్ కుటుంబాన్ని పరామర్శ..

- కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల అండ..
- కుంజ సూర్య రామ్ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం..
- మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు



మంగపేట. ములుగు జిల్లా . నవంబర్ 19 - (సూర్యోదయ వార్త.)

– ములుగు జిల్లా మంగపేట మండలం దోమెడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇన్చార్జి పల్నాటి సంతోష్ మాతృమూర్తి క్రీస్తుశేషులు రమాదేవి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి గురువారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, రమాదేవి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.ఆమె మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటని,మాతృమూర్తిని కోల్పోవడం ఎంతో బాధాకరమని పేర్కొంటూ,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో,ఆమె తనయుడు కుంజ సూర్య రామ్ ద్వారా బాధిత కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆ కుటుంబానికి మంత్రి సీతక్క అండ,సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని,కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య,ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు మురుకుట్ల నరేందర్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాడిషా ఆదినారాయణ,మండల అధికార ప్రతినిధి తాతినేని హరికృష్ణ,మండల కార్యదర్శి చప్పిడి వెంకటేశ్వర్లు,గ్రామ కమిటీ అధ్యక్షులు సోయం అచ్చలు,నాయకులు పిండిగా నాగరాజు,కోరం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు...

పూర్వ చేతి వృత్తిని అంతం చేయకూడదు...

కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం..



వాజేడు. ములుగు జిల్లా. నవంబర్ 19 (సూర్యోదయ వార్త. ప్రతినిధి)

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో గురువారం ఇప్పగూడెం గ్రామంలో పాత వస్తువులపై కాపెడు సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మారం క్లస్టర్ కోఆర్డినేటర్ (ఐ కె పి) పి.సత్యనారాయణ హాజరయ్యారు.సమూహిక అభ్యసనం, సహకారం – స్థానిక ఆర్థిక వినిమయాన్ని ప్రోత్సహించడానికి, 70 మంది కమ్యూనిటీ ఆధారిత సంస్థల (సి బిఓ) సభ్యులు యువత కోసం నైపుణ్య వినిమయ వస్తు మార్పిడి దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో, పాల్గొనేవారు చేతివృత్తులు, సాంప్రదాయ ఆహార తయారీ, చిన్న మరమ్మతు పనులు, వ్యవసాయ పద్ధతులు మరియు ఇతర జీవనోపాధి నైపుణ్యాల వంటి వివిధ స్థానిక నైపుణ్యాలను మనం వినియోగించుకోవాలనిని ధర్మవరం క్లస్టర్ కోఆర్డినేటర్ పి సత్యనారాయణ మాట్లాడారు.ఈ కార్యక్రమం వస్తు మార్పిడి వ్యవస్థను కూడా ప్రోత్సహిస్తుంది. దీని ద్వారా సమాజ సభ్యులు డబ్బు లేకుండా వస్తువులు మరియు సేవలను మార్పిడి చేసుకోవచ్చు, తద్వారా పరస్పర మద్దతు మరియు స్థానిక వనరుల భాగస్వామ్యం బలపడతాయి. ఈ చొరవ, పాల్గొనేవారికి కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి, స్థానిక జ్ఞానాన్ని గౌరవించడానికి, బలమైన సామాజిక సంబంధాలను నిర్మించుకోవడానికి సహాయపడటంతో పాటు, స్వావలంబనను కూడా ప్రోత్సహిస్తుంది ఈ కార్యక్రమానికి వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది హనుమంతు, వాజేడు యానిమేటర్స్ భాస్కర్, రమాదేవి, దీపిక, స్వరూప, ప్రసాదు, సీబీఓ సభ్యులు యూత్ సభ్యులు పాల్గొన్నారు..

మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని..

తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షులు. దర్ర దామోదర్..

వాజేడు. ములుగు జిల్లా నవంబర్ 19. (సూర్యోదయ వార్త. ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సఘం వాడబలిజ మత్స్యకార లకందరికీ ఒక ప్రకటన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్రా దామోదర్ గారు పిలుపుమేరకు నవంబర్ 21 ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామ గ్రామాన పల్లెల్లో ప్రతి మండల గ్రామాలలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి వాడబలిజలు ప్రతి ఒక్కరూ జెండా ఆవిష్కరణ చేయవలసిందిగా కోరుచున్నాము. తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం పిలుపునిస్తా ఉంది మన ఐక్యతే లక్ష్యంగా మనము ముందుకు సాగే విధంగా మత్స్యకారులం ఐక్యతగా ఉండే విధంగా జండా ఆవిష్కరణ ప్రతి ఒక్కరూ నిర్వహించే విధంగా చేయవలసిందిగా కోరుతున్నాం..

నవజాత శిశువుల సంరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

- చిన్నారుల భవిష్యత్తుకు భరోసా..
- పుట్టిన బిడ్డల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం
- డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, సూపరింటెండెంట్.
- ఏరియా ఆసుపత్రిలో ఘనంగా నవజాత శిశు సంరక్షణ వారోత్సవం--2026

భద్రాచలం, నవంబర్ 19. (సూర్యోదయ వార్త).

నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణ, వారి సంపూర్ణ ఎదుగుదలకు అవసరమైన సంరక్షణపై తల్లులకు అవగాహన కల్పించే లక్ష్యంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో నవజాత శిశు సంరక్షణ వారోత్సవం --2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. "చిన్నారులు చిన్నవారే.. వారి సామర్థ్యాలు గొప్పవి -- వారి ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతర అనుసరణ సంరక్షణ" అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ నవజాత శిశువులకు పుట్టినప్పటి నుంచే అవసరమైన వైద్య సంరక్షణ అందించడం ఎంతో ముఖ్యమని వివరించారు. శిశువులకు నిర్దీత షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయించడం, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు





శిశువుల పరిశుభ్రత పాటించడం, తల్లులు పౌష్టికాహారం తీసుకోవడం, శిశువులకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. నవజాత శిశువుల్లో ప్రమాద సూచనలను ముందుగానే గుర్తించడం, అవసరమైన సమయంలో వైద్య సేవలు పొందడం, ఎల్ఎంయూ సౌకర్యాల లభ్యత, వాటి ప్రయోజనాల గురించి వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవడం ద్వారా తల్లులకు సురక్షిత ప్రసవ సేవలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సంరక్షణ అందుతుందని వైద్యులు సూచించారు. తల్లులు వైద్యుల సూచనలు పాటిస్తూ శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ సంతోష్, డాక్టర్ మల్లేష్ మార్గదర్శకత్వంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ విజయరావు, డాక్టర్ విజయ్, డాక్టర్ సాయి కిషోర్, ఎన్ఆర్సీ విభాగం నోడల్ అధికారి డాక్టర్ పూజ, కౌన్సిలర్ సువర్ణ, ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు టి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం, గోపీ, నరసింహ, గర్భిణీలు మరియు తల్లులు పాల్గొన్నారు.

రొయ్యూర్ గ్రామంలో 37 మందికి చేయూత పింఛన్ పత్రాల పంపిణీ..

- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- గ్రామ పంచాయతీ సర్పంచ్ - కావిరి అర్జున్.

ఏటూరునాగారం, ములుగు జిల్లా. నవంబర్ 19: (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రొయ్యూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ ఆధ్వర్యంలో గురువారం రొయ్యూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో 37 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అర్హులైన పేద



కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. పింఛన్లు పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.. మంత్రి సీతక్క సహకారం, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సూచనలతో గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ కావిరి అర్జున్ తెలిపారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, మంత్రి సీతక్క గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకుదారి మహేష్ కార్యదర్శి వీరు నాయక్ వార్డు సభ్యులు గ్రామ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

తెల్లం శరత్‌ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి..

- నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని..
- మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య..

మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 19 (సూర్యోదయ వార్త)

భద్రాచలం లాడ్జి వద్ద ఆదివాసి యువకుడు తెల్లం శరత్ హత్యకు గురైన ఘటనను మన్యసీమ పరిరక్షణ సమితి -- డోలు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివాసి



యువకుడు తెల్లం శరత్ హత్యకు కారణమైన నిందితులను, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే, విచారణలో ఎస్సీ, ఎస్టీలపై అఘాయిత్యాల నిరోధక చట్టం (ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం) వర్తించే అంశాలు వెల్లడైతే ఆ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరారు.ఆదివాసి యువకుడి కుటుంబానికి ప్రభుత్వం తక్షణ న్యాయం చేయడంతో పాటు తగిన ఆర్థిక పరిహారం అందించాలని, కుటుంబానికి ప్రభుత్వపరంగా అన్ని విధాలా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆదివాసీలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఈసం యాదయ్య స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మన్య సీమ జిల్లా అధ్యక్షులు ఈసం రాజు, మన్య సీమ ఉపాధ్యక్షులు ఆక తిరుమలరావు, ప్రధాన కార్యదర్శి తోలేం సుధాకర్, మన్యసీమ జిల్లా కార్యదర్శి ఈసం కృష్ణ కుమార్, మన్యసీమ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, ఇర్ప చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు..

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంపై విస్తృత ప్రచారం చేపట్టాలి..

- సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ నాయకులకు పాంప్లెట్ల పంపిణీ..
- ప్రతి కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించాలి: పేరం వెంకటేశ్వర్లు

పినపాక. భద్రాది కొత్తగూడెం జిల్లా. నవంబర్ 19 (సూర్యోదయ వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంపై ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇందిరమ్మ కుటుంబ బీమా పథకానికి



సంబంధించిన పాంప్లెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పేరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికీ వివరించాలని పార్టీ నాయకులకు సూచించారు. గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ అర్హులైన కుటుంబాలకు పథకంపై పూర్తి అవగాహన కల్పించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అండగా నిలవడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిసీసీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, బూర్గంపాడు వ్యవసాయ కమిటీ చైర్మన్ తొలేం కళ్యాణి, దిశా కమిటీ సభ్యులు సమ్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

కమలాపురం సమీపంలో రోడ్డు ప్రమాదం..

- అదుపుతప్పి గుంతలో పడి ఆటో బోల్తా...
- ఐదుగురికి గాయాలు. ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు..

మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 19 - (సూర్యోదయ వార్త)

– ములుగు జిల్లా మంగపేట మండలం కేంద్రంలో గురువారం ఉదయం 10 గంటల సమయంలో భూపతిపూర్ నుంచి ఏటూరునాగారం రాంనగర్ కు ఇట్టం సుధాకర్ కు కూలికి వెళు న్న 17 మంది కూలీలను ఎక్కించుకొని వెళుతున్న బజాజ్ మాక్సిమా ప్యాసింజర్ ఆటో (+ 37ం0691) కమలాపురం దాటిన తర్వాత అరటి తోట సమీపంలోనే మూలమలుపు వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కన గుంతలో పడిపోయింది. ఈ





ప్రమాదంలో ఇద్దరికీ చేతులు విరగగా మరో ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న మంగపేట ఎస్సై వి. మధుకర్ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా ఏటూరు నాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కర్రి భద్రయ్య. ఆవుల అనిత. ఎట్టి పెంటక్క. కోడి పల్లవి. కర్రీ నారాయణ. ఉన్నారు. వీరంతా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామ పరిధిలోని భూపతిపూర్ గ్రామానికి చెందినవారు.

లింగాల అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన సర్పంచ్..

- మొగిలిపల్లి రవీందర్.

తాడ్వాయి. ములుగు జిల్లా. నవంబర్ 19- (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ములుగు జిల్లా తాడువాయి మండలం లింగాల గ్రామపంచాయతీ లింగాలలోనీ అంగన్వాడి కేంద్రాన్ని గురువారం గ్రామపంచాయతీ సర్పంచ్ – మొగిలిపల్లి రవీందర్ తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలో ఉన్న పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అంగన్వాడి టీచర్ ను పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం నాణ్యత ప్రామాణాలతో ఉండాలని సర్పంచ్ రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి. మోడెం రాజేష్. వార్డు సభ్యుడు. చేపల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యోదయ వార్త
తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం...

రాంపూర్ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం.

- సీసీ రోడ్డు ప్రారంభం.
- గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం..
- ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు కృషి.
- సర్పంచ్ ఈసం జనార్దన్.



ఏటూరునాగారం, నవంబర్ 19:(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రాంపూర్ (అగ్రహార్) గ్రామంలో నూతనంగా సీసీ రోడ్లను ముళ్లకట్ట సర్పంచ్ ఈసం జనార్దన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ప్రజల రోజువారీ రాకపోకలకు ఇబ్బందులు తొలగి, సౌకర్యవంతమైన ప్రయాణానికి మార్గం సుగమం కానుందని నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ఎంతో కీలకమని, ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.గ్రామాల అభివృద్ధి, ప్రజా సౌకర్యాల మెరుగుదలే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సమిష్టిగా కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

రమణక్కపేటలో కాలిపోయిన ఇల్లు .. అధికారుల పంచనామా..



మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 19 (సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు కాలిపోయిన ఘటన స్థలాన్ని గురువారం పంచాయతీ కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు. ఆర్ ఐ . ఏసు పాదం. జి పి ఓ కన్నయ్య సందర్శించి పంచనామ చేశారు. అనంతరం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ అగ్ని ప్రమాదంలో రూ. లక్ష విలువైన వస్తువులు. ఐదు తులాల బంగారం.రూ. ఐదు లక్షల నగదు కాలీ నట్లు నిర్ధారణ చేశారు..

గట్టమ్మ ఆలయంలో అరుదైన కొబ్బరికాయ..



- ములుగు. నవంబర్ 19 - (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రం గట్టమ్మ తల్లి ఆలయంలో అరుదైన రెండు గదుల కొబ్బరికాయ భక్తులను ఆశ్చర్యానికి గురి చేసింది. అమ్మవారి దర్శనానికి వచ్చిన ఓ భక్తుడు కొబ్బరికాయ కొట్టగా లోపల మధ్యలో పెంకు గోడల ఏర్పడి రెండు వేర్వేరు గదులుగా కనిపించింది. రెండు భాగాల్లోనే తెల్లని కొబ్బరి గుజ్జు ఉండడం విశేషం. ఈ వింతను చూసిన భక్తులు ఆసక్తిగా తిలకించారు. కొందరు అమ్మవారి మహిమ గా భావించారు..

కార్మిక సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే ఉద్యమం ఉధృతం !

యైటింక్లయిన్ కాలనీ : సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం ఇకనైనా నిర్లక్ష్య వైఖరిని వీడాలని, కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహారెడ్డి, ధర్మపురి, జనరల్ సెక్రటరీ ఎం.డి. అక్రమ్ డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమతో వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తున్న సంస్థలో వారి సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేయడం సమంజసం కాదన్నారు. ఈ నెలాఖరులోగా పెండింగ్ సమస్యలపై సానుకూల నిర్ణయం తీసుకోకుంటే సింగరేణి ఎండీ కార్యాలయాన్ని ముట్టడించి తమ సత్తా చాటుతామని హెచ్చరించారు. తెలంగాణ మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఆర్జీ-2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో, ఓసీపీ-3 ప్రాజెక్టు సెక్రటరీ కొంగర రవీందర్ అధ్యక్షతన గురువారం ఓసీపీ-3 కృషి భవన్, బేస్ వర్క్‌షాప్‌లో నిర్వహించిన గేట్ మీటింగ్‌కు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.

మంగపేట పుష్కర ఘాట్ పనులు , నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

- ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో..
- గోదావరి పుష్కర ఘాట్‌ను సందర్శించి ప్రతిపాదిత అభివృద్ధి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన పీఓ





ఏటూరునాగారం, నవంబర్ 19: మండపేట. ములుగు జిల్లా. నవంబర్ 19 (సూర్యోదయ వార్త)

– మంగపేట గోదావరి పుష్కర ఘాట్ వద్ద చేపట్టనున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మంగపేట పుష్కర ఘాట్‌ను సందర్శించిన ఆయన, అక్కడ చేపట్టాల్సిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా పుష్కర ఘాట్ వద్ద పాత ట్యాపులు, పంపులు, 25 హెచ్‌పీ మోటార్లు, విద్యుత్ పరికరాలు, పైప్‌లైన్ల తొలగింపు, అవసరమైన కొత్త ఏర్పాట్లు, ఇన్‌ఫిల్ట్రేషన్ బావుల నిర్మాణం, ఇసుక తొలగింపు, బోట్లకు ఆన్‌లైన్ క్లోరినేషన్, ఘాట్ పరిసరాల్లో క్లోరినేషన్ వంటి పనుల వివరాలను పరిశీలించారు. తాగునీరు, పరిశుభ్రత, క్లోరినేషన్, బారికేడ్లు, మహిళలకు అవసరమైన సౌకర్యాల ఏర్పాట్లలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు.పుష్కర ఘాట్ అభివృద్ధి పనులు ప్రజలకు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు...

యువత స్వయం ఉపాధి సాధించాలి..

- ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో.
- వైటీసీ ని ఆకస్మికంగా సందర్శించిన పీఓ.
- పీసీ , ఎస్సై అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ..
- నాలుగు స్కిల్ ట్రైనింగ్ కోర్సుల పరిశీలన





ఏటూరునాగారం, నవంబర్ 19:(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

గిరిజన, గ్రామీణ ప్రాంతాల యువతకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలతో పాటు నైపుణ్యాభివృద్ధి ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో తెలిపారు. గురువారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటీసీ)ను ఆకస్మికంగా సందర్శించిన ఆయన, అక్కడ నిర్వహిస్తున్న పోటీ పరీక్షల శిక్షణ, స్కిల్ ట్రైనింగ్ కోర్సులను పరిశీలించారు.

పీసీ , ఎస్సై అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ:

వైటీసీ లో పోలీస్ కానిస్టేబుల్ (పి సీ), సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్సై ప్రిలిమినరీ పరీక్షలకు శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో పీఓ ముఖాముఖి నిర్వహించారు. వారి పరీక్షల సన్నద్ధత, శిక్షణ విధానం, చదువులో పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీసీ , ఎస్సై పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అభ్యర్థులకు పంపిణీ చేశారు..అభ్యర్థులు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో చదవాలని, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు నిరంతర సాధన చేయాలని సూచించారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే క్రమశిక్షణ, సమయపాలన, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమయాన్ని వృథా చేయకుండా చదువుపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ద్వారా తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని అభ్యర్థులకు పీఓ సూచించారు.


స్కిల్ ట్రైనింగ్ కోర్సుల పరిశీలన:.

అనంతరం వైటీసీ లో నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను పీఓ పరిశీలించారు. డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, క్రమ్ , బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులకు సంబంధించిన శిక్షణ తరగతులను సందర్శించి, శిక్షణ పొందుతున్న యువతీ యువకులతో మాట్లాడారు. వారి శిక్షణ, అభ్యాస విధానం, ప్రాయోగిక పరిజ్ఞానం గురించి వివరాలు తెలుసుకున్నారు. శిక్షణార్థులు తమకు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, శిక్షణ పూర్తయిన అనంతరం ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలు కేవలం తరగతులకే పరిమితం కాకుండా, అభ్యర్థులకు వృత్తిపరమైన నైపుణ్యాలు, ఉపాధి సాధించే సామర్థ్యాన్ని పెంపొందించేలా ఉండాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.గ్రామీణ, గిరిజన ప్రాంతాల యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహం అందిస్తోందని పీఓ తెలిపారు. యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి సరైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించడం ద్వారా ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు వైటీసీ కీలక వేదికగా నిలవాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జేడీఎం కొండలరావు, ఏటీడీఓ అజయ్, వైటీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోహీర్ గ్రామ విద్యుత్ సమస్యల పరిష్కారానికి హామీ..

- సీఎండీ అరుణ్ రెడ్డి
- నూతన సబ్‌స్టేషన్ నిర్మాణ పనుల పరిశీలన.
- విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు.





ఏటూరునాగారం, నవంబర్ 19: (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రోహీర్ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సీఎండీ అరుణ్ రెడ్డి సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన సీఎండీ అరుణ్ రెడ్డి గారికి రొయ్యూరు గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్ ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం సర్పంచ్ అర్జున్ మాట్లాడుతూ.. రోహీర్ గ్రామానికి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయించిన మంత్రి సీతక్క గారికి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు, ప్రజలకు విద్యుత్ సమస్యలు తగ్గి ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.అలాగే గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ విద్యుత్ సమస్యలు, గ్రామానికి సంబంధించిన ఇతర విద్యుత్ ఇబ్బందులను సీఎండీ అరుణ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన సీఎండీ, రొయ్యూరు గ్రామంలో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి విద్యుత్ సౌకర్యాల మెరుగుదల ఎంతో కీలకమని, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎస్ఈ సదానందం, డీఈ పురుషోత్తం, లైన్‌మెన్ రాజేష్, లైన్ ఇన్‌స్పెక్టర్ సుజిత్, అసిస్టెంట్ లైన్‌మెన్ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డోంగిరి మధుబాబు, కార్యదర్శి వీరు నాయక్, వార్డు సభ్యులు గజ్జల అంకుల్, కారోబార్ గజ్జల శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

జిల్లా స్థాయి ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ క్విజ్ పోటీలు..

జడ్పీహెచ్ఎస్ మంగపేట విద్యార్థులకు ప్రథమ స్థానం.



మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 19 (సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ (ఎలక్టరల్ లీటరసీ క్లబ్) క్విజ్ పోటీల్లో ములుగు జిల్లా, మంగపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్పీహెచ్ఎస్) మంగపేట విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఎండీ . అస్వియా – సయ్యద్ మహవీన్ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచి పాఠశాలకు, మంగపేట మండలానికి గర్వకారణంగా నిలిచారు.ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ప్రాముఖ్యత, భారత రాజ్యాంగం, పౌర బాధ్యతలు, ఎన్నికల వ్యవస్థపై అవగాహన పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యం. ఈ అంశాలపై విద్యార్థులు సమగ్ర అవగాహనతో క్విజ్ పోటీల్లో పాల్గొని తమ విజ్ఞానాన్ని, ప్రతిభను చాటుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ విజయానికి కృషి చేసిన గైడ్ టీచర్లుగా వ్యవహరించిన సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు సతీష్ నాగేశ్వర్ రావు ను , ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎండీ . అసఫియా , సైద్ మహవీన్ లను మంగపేట మండల విద్యాశాఖ అధికారి. మంగపేట ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు పోడెంమేనకప్రత్యేకంగా అభినందించి ఘనంగా ప్రశంసించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు వివిధ విద్యా, విజ్ఞాన సంబంధిత పోటీల్లో చురుకుగా పాల్గొని తమలోని ప్రతిభను వెలికితీయాలని సూచించారు. జిల్లా స్థాయిలో సాధించిన ఈ ప్రథమ స్థానం మరిన్ని విజయాలకు నాంది కావాలని ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే పోటీల్లో కూడా ప్రథమ స్థానాలు సాధించడమే కాకుండా, రాష్ట్ర స్థాయిలోనూ అత్యున్నత ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.అలాగే, విద్యార్థుల విజయాల వెనుక ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వం, ప్రోత్సాహం, సమష్టి కృషి ఎంతో కీలకమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు.ఈ అభినందన కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు క్రాంతి, ఉపాధ్యాయులు నాగేందర్, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్, అనసూయ, సునీత సింధూజ తదితరులు పాల్గొని విజేత విద్యార్థులను, గైడ్ టీచర్లను అభినందించారు.జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థుల విజయంతో జడ్పీహెచ్ఎస్ మంగపేట పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ విజయం ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

తెలుగు సినిమాలకు దూరం కావడంపై
క్లారిటీ ఇచ్చిన నటి శ్రీలీల



గత కొంతకాలంగా తెలుగు సినిమాల్లో పెద్దగా కనిపించకపోవడంపై వస్తున్న ప్రచారానికి నటి శ్రీలీల తెరదించింది. తాను టాలీవుడ్‌కు దూరం కాలేదని, తన చదువు వల్లే కొత్త సినిమాలు అంగీకరించలేకపోయానని స్పష్టం చేసింది. హైదరాబాద్‌లో జరిగిన 'ఓం' (ఓ.ఎం: ఆపరేషన్ మోల్) చిత్ర ప్రీరిలీజ్ వేడుకలో పాల్గొన్న ఆమె, ఈ మేరకు స్పష్టతనిచ్చింది. ఎంబీబీఎస్ పూర్తి చేసిన తర్వాత నిబంధనల ప్రకారం రెండేళ్ల పాటు మెడికల్ ఇంటర్న్‌షిప్ చేయాల్సి వచ్చిందని శ్రీలీల తెలిపింది. ఈ ఇంటర్న్‌షిప్ కోసం ముంబయిలోని డీవై పాటిల్ యూనివర్సిటీలో తాను ప్రత్యక్షంగా హాజరుకావడం తప్పనిసరి కావడంతో, కొత్త చిత్రాల షూటింగ్‌లకు సమయం కేటాయించలేకపోయానని వివరించింది. ఆ సమయంలోనే తాను 'ఓం' సినిమాకు మాత్రమే సంతకం చేశానని పేర్కొంది. మెడిసిన్ తప్ప తెలుగు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉండటానికి మరే ఇతర కారణాలు లేవని తేల్చిచెప్పింది. ఇదే సమయంలో తన కెరీర్, సినిమాల ఎంపికపై కూడా శ్రీలీల మాట్లాడింది. "చాలా చిన్న వయసులో నటిగా ప్రయాణాన్ని మొదలుపెట్టాను. కెరీర్ తొలిరోజుల్లో సినిమాల ఎంపిక విషయంలో నాకు పెద్దగా స్వేచ్ఛ ఉండేది కాదు. వచ్చిన అవకాశాలను అంగీకరిస్తూ ముందుకు వెళ్లాను. కొన్ని సినిమాల తర్వాత తప్పులు ఎక్కడ జరుగుతున్నాయో అర్థమైంది. ఇప్పుడు సినిమాల ఎంపికలో పరిణతి వచ్చింది" అని వివరించింది. ధనుష్ కథానాయకుడిగా నటించిన 'ఓం' చిత్రం నవంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో శ్రీలీల చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారాయి. మెడికల్ బాధ్యతలు పూర్తి కావడంతో ఆమె త్వరలోనే మరిన్ని ప్రాజెక్టులతో తెలుగు తెరపై సందడి చేయనుంది.

ప్రేమలో పడాల్సిన
సమయం వచ్చేసింది..



'రాయవలస' థర్డ్ సింగిల్ అప్డేట్

అమెరికాలో స్థిరపడిన రాధిక జయంతి దర్శకత్వంలో, ఆమె కుమారుడు కార్తీక్ జయంతి హీరోగా పరిచయం అవుతున్న ఇంటెన్స్ యాక్షన్ డ్రామా 'రాయవలస' . ఇందులో అన్నపూర్ణమ్మ, జయప్రకాశ్, కాశీ విశ్వనాథ్ కీలక పాత్రల్లో కనిపించ బోతున్నారు. రేసన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై గోపీ కృష్ణ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్ల వేగం పెంచారు. రెండు పాటలను రిలీజ్ చేయ గా, తాజాగా మూడో పాట అప్‌డేట్ ఇచ్చారు. "సినిమాలోని మాస్ కోణాన్ని చూశారు. ఇక ఇప్పుడు ప్రేమలో పడాల్సిన సమయం వచ్చేసింది. బ్యూటిఫుల్ మెలోడీ లోడింగ్" అంటూ క్రేజీ క్యాప్షన్ జత చేశారు. ఈ మెలోడీ సాంగ్‌ను నవంబర్ 20న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది.

ఓటీటీలోకి వచ్చేసిన
విశ్వక్ సేన్ 'కల్ట్'..



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ స్వీయ దర్శకత్వంలో నటించిన సైకలాజికల్ స్లాషర్ థ్రిల్లర్ 'కల్ట్' అనూహ్యంగా ఓటీటీలోకి వచ్చేసింది. థియేటర్లలో విడుదలైన కేవలం 20 రోజులకే ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రావడం విశేషం. ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియో (ూుమొఓశీఅ ్రతీఱఅవ ఎఱఅనవశీ) వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రేక్షకులకు అందుబాటులో ఉంది. 2026 అక్టోబర్ 30న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం, మిశ్రమ స్పందనల మధ్య థియేటర్ రన్ పూర్తి చేసుకున్న వెంటనే ఓటీటీలోకి అడుగుపెట్టింది.

కథ విషయానికి వస్తే, ఒక భారీ పార్టీ వేడుకగా మొదలైన సంబరం, వరుస హత్యలు మరియు ఉత్కంఠభరిత పరిణామాలతో ప్రమాదకరంగా మారుతుంది. ఆ పరిస్థితుల్లో డీఎస్పీ సంకల్ప్ నాయక్ పాత్రలో విశ్వక్ సేన్ ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు, అసలు మిస్టరీ ఏంటి అనే ఆసక్తికర అంశాలతో ఈ స్లాషర్ థ్రిల్లర్ సాగుతుంది. విశ్వక్ సేన్ సరసన గాయత్రీ భరద్వాజ్ హీరోయిన్‌గా నటించగా, తారక్ పొన్నప్ప, మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, ప్రజ్ఞ కీలక పాత్రల్లో కనిపించారు. తరుణ్ భాస్కర్ సంభాషణలు అందించగా, రవి బస్రూర్ సంగీతం సమకూర్చారు. తారక్ సినిమాస్ ఎల్ఎల్పీ, వన్మయే క్రియేషన్స్ బ్యానర్లపై సందీప్ కాకరాల, కరాటే రాజు ఈ చిత్రాన్ని నిర్మించారు. థియేటర్లలో మిస్సయిన వారు లేదా కొత్త స్లాషర్ థ్రిల్లర్ జోనర్‌ను ఇష్టపడే ప్రేక్షకులు ఇప్పుడు ఇంట్లోనే అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రాన్ని వీక్షించవచ్చు.

'100 గ్రేటెస్ట్ స్టార్స్'
జాబితాలో షారుఖ్..

ఆస్కార్ విజేతలను వెనక్కి నెట్టి..



బాలీవుడ్ అగ్ర నటుడు షారుఖ్ ఖాన్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజీన్ 'వెరైటీ' విడుదల చేసిన 'ది 100 గ్రేటెస్ట్ మూవీ స్టార్స్ ఆఫ్ ఆల్‌టైమ్' జాబితాలో చోటు సంపాదించుకున్నారు. ఆయన 92వ స్థానాన్ని సొంతం చేసుకున్నట్లు వెరైటీ తెలిపింది. షారుఖ్ ఈ జాబితాలో నిలిచిన ఏకైక భారతీయ నటుడు కావడం విశేషం. హాలీవుడ్ ప్రముఖ నటీనటులు సిల్వెస్టర్ స్టాలోన్ (99), ఎడిల్ ముర్ఫీ (96) లాంటివారితో పాటు, ఆస్కార్ అవార్డులు అందుకున్న జొవాక్విన్ ఫ్యూనిక్స్ (93), ఎమ్మా స్టోన్ (94), ఫిలిప్ సెయ్‌మర్ హఫ్‌మాన్ (95)ల కన్నా షారుఖ్ ముందుండటం గమనార్హం. కెరీర్ తొలినాళ్లలో బాజీగర్, డర్ లాంటి చిత్రాల్లో ప్రతినాయక ఛాయలున్న పాత్రలతో మెప్పించిన షారుఖ్, ఆ తరువాత దిల్‌వాలే దుల్హనియా లే జాయేంగే, దేవదాస్ లాంటి చిత్రాలతో రొమాంటిక్ హీరోగా చెరగని ముద్ర వేశారని వెరైటీ కొనియాడింది. అభిమానులు ఆయన్ను ముద్దుగా కింగ్ ఖాన్ అని పిలుస్తారని పేర్కొంది. ఇక ఈ జాబితాలో 1950ల నాటి గ్లామరస్ తార మార్లిన్ మన్రోకు తొలి స్థానం దక్కింది. రెండో స్థానంలో అలనాటి ప్రముఖ నటుడు హమ్‌ఫ్రీ బొగర్ట్, మూడో స్థానంలో సుప్రసిద్ధ హాస్య నటుడు చార్లీ చాప్లిన్ నిలిచారు.



సూరజ్ సినిమాలో నటించడం నా చిన్ననాటి కల నిజమైనట్లు ఉంది: శార్వరీ వాఘ్

బాలీవుడ్ యంగ్ బ్యూటీ శార్వరీ వాఘ్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. ఒకే ఏడాదిలో మై వాపస్ ఆవుంగా, ఆల్ఫా వంటి చిత్రాలతో అలరించిన ఆమె, ఇప్పుడు 'యే ప్రేమ్ మోల్ లియా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఆయుష్మాన్ ఖురానా సరసన శార్వరి హీరోయిన్‌గా కనిపించనుంది. ప్రముఖ దర్శకుడు సూరజ్ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రానికి హిమేష్ రేష్మియా సంగీతం అందించారు. పెళ్లి తర్వాత అమ్మాయి అత్తింటికి వెళ్లకుండా, ఆమె కుటుంబ బాధ్యతల కోసం అబ్బాయే అమ్మాయి ఇంటికి రావడం అనే కొత్త కాన్సెప్ట్‌తో ఈ సినిమా రూపొందింది. షూటింగ్ పూర్తి చేసుకుని నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శార్వరికి ఓ ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. ఈ ఏడాదిలో మూడు సినిమాలు రావడం, ఇండస్ట్రీ తనపై పెట్టుకున్న అంచనాల వల్ల ఒత్తిడిగా అనిపిస్తోందా? అని యాంకర్ అడిగిన ప్రశ్నకు.. ఆమె స్పందిస్తూ.. ప్రేక్షకులు తనను ఇంత బాగా ఆదరిస్తున్నందుకు ఎంతో కృతజ్ఞతగా ఉందని శార్వరీ తెలిపింది. వైవిధ్యమైన పాత్రలతో తనపై నమ్మకం ఉంచిన దర్శకులందరికీ థ్యాంక్స్ చెప్పింది. ముఖ్యంగా సూరజ్ బర్జాత్యా దర్శకత్వంలో పనిచేయడం తన జీవితంలో ఒక కల నిజమైన సందర్భమని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. చిన్నప్పటి నుంచి రాజశ్రీ ప్రొడక్షన్స్ సినిమాలను చూస్తూ పెరిగానని, ఇంట్లో తన తల్లిదండ్రుల ముందు ఆ పాటలకు డ్యాన్స్ చేస్తూ, సీన్లను నటించి చూపించేదాన్నని గుర్తు చేసుకుంది. ఇప్పటికీ ఇంట్లో అలా చేస్తూనే ఉంటానని చెప్పింది. అందుకే తనకు ఎలాంటి ఒత్తిడి లేదని, రోజూ కష్టపడుతూ ఈ ప్రయాణాన్ని ఎంతో ఎంజాయ్ చేస్తున్నానని పేర్కొంది.

'టైసన్ నాయుడు' టీజర్.!



బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రధాన పాత్రలో, దర్శకుడు సాగర్ కె. చంద్ర తెరకెక్కిస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'టైసన్ నాయుడు'. ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో పవర్‌ఫుల్ లుక్‌తో కనిపించనున్నారు.

నేహా శెట్టి, ప్రగ్యా జైస్వాల్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాలో నరేష్, రావు రమేష్, సునీల్ తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'మదరాసి రబ్బరు బొమ్మ' పాటకు మంచి స్పందన లభించగా, తాజా టీజర్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. త్వరలోనే చిత్ర విడుదల తేదీపై మేకర్స్ అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది.